ధాన్యం తూకాల్లో అధికారుల పర్యవేక్షణ కరువు

- డీఆర్‌డీఓ శేఖర్‌రెడ్డి తనిఖీల్లో వెలుగులోకి
- ఏపీఎం, సీసీకి నోటీసులు జారీ

ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న డీఆర్‌డీఓ

నార్కట్‌పల్లి, నవంబర్ 14 : మండలంలోని అమ్మనబోలు ఐకేపీ కేంద్రంలో ధాన్యం తూకాల సమయంలో అధికారుల పర్యవేక్షణ లేకపోవడంపై డీఆర్‌డీఓ శేఖర్‌రెడ్డి సంబంధిత అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం మండలంలోని చౌడంపల్లి, బ్రాహ్మణ వెల్లెంల, కొండపాకగూడెం, అమ్మనబోలు, నెమ్మాని గ్రామాల్లోని ఐకేపీ కేంద్రాలను ఆయన తనిఖీ చేశారు. అమ్మనబోలు ఐకేపీ కేంద్రంలో ధాన్యాన్ని హమాలీలు కాంటా వేస్తుండగా అక్కడ సీసీ లేకపోవడంతో ఏపీఎంను పిలిపించి ధాన్యాన్ని మళ్లీ తూకం వేయించారు. అయితే ధాన్యం ఎక్కువగా తూస్తుండడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. ధాన్యం తూకం సమయంలో అధికారులు పర్యవేక్షించాల్సి ఉన్నా వారు లేక పోవడంతో సీసీ, ఏపీయంకు నోటీసులు జారీ చేశారు. ఆయన వెంట ఏపీఎం శ్రీదేవి, సీసీలు రమాదేవి, రమేశ్, వీఓఏలు ఉన్నారు.

చట్టాలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలి

- సివిల్ జడ్జి ఆరీఫ్

కార్యక్రమంలో మాట్లాడుతున్న జడ్జి ఆరిఫ్

శాలిగౌరారం, నవంబర్ 14 : విద్యార్థులు పాఠశాల స్థాయి నుంచే చట్టాలపై అవగాహన పెంచుకోవాలని నకిరేకల్ సివిల్ జడ్జి షేక్ ఆరీఫ్ సూచించారు. గురువారం మండలంలోని వల్లాల గ్రామంలోని మోడల్‌స్కూల్‌లో ఎక్స్ అఫీషియల్ చైర్మన్, మండల లీగల్ సర్వీస్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన సదస్సులో విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పులిజర్ల శంభయ్య, సీఐ కొండల్‌రెడ్డి, ఎస్ఐ సైదులు, పాఠశాల ప్రిన్సిపాల్ కృష్ణమోహన్, వైస్ ప్రిన్సిపాల్ సంధ్యారాణి, పీడీ బొడ్డు మల్లేశ్ పాల్గొన్నారు.

సమగ్ర కుటుంబ సర్వేను పకడ్బందీగా చేపట్టాలి

- ఎమ్మెల్యే బాలూనాయక్

సర్వే పత్రాలు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే బాలూనాయక్

దేవరకొండరూరల్, నవంబర్ 14 : సమగ్ర కుటుంబ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని ఎమెల్యే నేనావత్ బాలూనాయక్ సూచించారు.బుధవారం మండలంలోని సూర్యతండాలో నిర్వహించిన ఇంటింటి కుటుంబ సర్వేను ఎమ్మెల్యే పరిశీలించారు. ఎన్యూమరేటర్లు ప్రతి ఇంటిని సందర్శించి, సమగ్ర సమాచారం సేకరించాలని సూచించారు. సర్వేకు ప్రజలు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ఆర్‌డీఓ రమణారెడ్డి, ఎంపీడీఓ డానియల్, ఏఈ శంకర్, మాజీ సర్పంచ్ నారాయణనాయక్, గోపాల్‌నాయక్, హన్మంతు, రెడ్యా పాల్గొన్నారు.

నాణ్యతలేని ఉచిత చేప పిల్లల పంపిణీ

- అధికారులు, కాంట్రాక్టర్‌పై ఎమ్మెల్యే ఆగ్రహం

వివరాలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే బీఎల్‌ఆర్

అడవిదేవులపల్లి, నవంబర్ 14: మండలంలోని టెయిల్ పాండ్ రిజర్వాయర్‌లో గురువారం ఉచిత చేప పిల్లలను వదిలే కార్యక్రమాన్ని మత్స్యశాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి తక్కువ సైజ్‌తో, నాణ్యతలేని చేప పిల్లలను చూసి మత్స్యశాఖ అధికారులపై, కాంట్రాక్టర్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. నాణ్యతలేని చేప పిల్లలను టెయిల్‌పాండ్‌లో వదలవద్దని ఆదేశించారు. తక్షణమే చేప పిల్లలను వెనక్కి పంపించి నాణ్యమైన వాటిని తెప్పించాలని ఆదేశించారు. అయితే అధికారులు, కాంట్రాక్టర్ ఎమ్మెల్యే వెళ్లిపోయిన కొన్ని గంటల తర్వాత చేప పిల్లలను యథావిధిగా టెయిల్ పాండ్‌లో వదిలారు. మొత్తం 11.25లక్షల చేప పిల్లల్లో పెద్ద సైజు ఉన్న వాటిని వదిలామని, చిన్నసైజ్ ఉన్న వాటిని తిప్పి పంపినట్లు అధికారులు తెలిపారు. కార్యక్రమంలో డీఎఫ్‌ఓ చరిత, ఎఫ్‌డీఓ మారయ్య, మత్స్య సంఘం జిల్లా అధ్యక్షుడు కనుకు వెంకటనారాయణ. జిల్లా డైరెక్టర్లు వీరయ్య, శ్రీనివాస్, డీసీసీ అధ్యక్షుడు కేతావత్ శంకర్‌నాయక్, నాయకులు పాల్గొన్నారు.

పేరూరు శివాలయ అభివృద్ధికి కృషి

- ఎమ్మెల్యే జయవీర్‌రెడ్డి

ఆలయ కమిటీతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జయవీర్‌రెడ్డి

హాలియా, నవంబర్ 14 : అనుముల మండలం పేరూరు గ్రామంలోని స్వయం భూ సోమేశ్వరస్వామి ఆలయాన్ని గురువారం సాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్‌రెడ్డి సందర్శించారు. స్వామివారికి పూజలు నిర్వహించారు. కాకతీయ రాజుల కాలంలో నిర్మించిన అలయాన్ని అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఆయన వెంట ఆలయ చైర్మన్ రిక్కల కొండారెడ్డి, గౌని రాజారమేశ్‌యాదవ్, పోశం శ్రీనివాస్ గౌడ్, యడవల్లి రాంబాబు ఉన్నారు.

మిల్లర్లు మద్దతు ధర చెల్లించాలి

రైతు పండించిన ధాన్యానికి మిల్లర్లు మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేయాలని, లేని పక్షంలో చర్యలు తప్పవని ఎమ్మెల్యే జయవీర్‌రెడ్డి హెచ్చరించారు. మిల్లర్లు ధర తగ్గించి ధాన్యం కొనుగోలు చేస్తున్నారన్న సమాచారంతో ఎమ్మెల్యే గురువారం వజ్ర తేజ రైస్ మిల్లును తనిఖీ చేశారు. ధాన్యం కొనుగోలు, మిల్లర్లు చెల్లిస్తున్న ధర వంటి విషయాలను రైతులను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట నాయకులు యడవల్లి నరేందర్‌రెడ్డి, కాకునూరి నారాయణ, కుందూరు వెంకట్‌రెడ్డి, చింతల చంద్రారెడ్డి, నిడమనూరు మార్కెట్ కమిటీ చైర్మన్ అంకతి సత్యం, గౌని రాజారమేశ్‌యాదవ్, రాజేందర్‌రెడ్డి ఉన్నారు.

తోటి విద్యార్థులు కొట్టారని..
మనస్తాపంతో విద్యార్థి ఆత్మహత్యాయత్నం

దేవరకొండరూరల్, నవంబర్14 : తోటి విద్యార్థులు కొట్టారని మనస్తాపంతో విద్యార్థి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటన గురువారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. సీఐ నర్సింహులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని శేరిపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని పెద్దతండాకు చెందిన సునీత,సీతారాం దంపతుల కుమారుడు రమావత్ జోశ్ దేవరకొండ పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్నాడు. గతంలో పెద్దవూర గిరిజన పాఠశాలలో చదువుకున్నప్పుడు తోటి విద్యార్థులతో గొడవ పడ్డాడు. దానిని మనస్సులో పెట్టుకున్న సదరు విద్యార్థులు ఈ నెల 11న దేవరకొండకు వచ్చి జోశ్‌ను కొట్టారు. దాంతో మనస్తాపానికి గురైన జోశ్ అదేరోజు ఇంటికి వెళ్లి గడ్డిమందు తాగాడు. గమనించిన తల్లిదండ్రులు చికిత్స నిమిత్తం దేవరకొండలోని ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. అతడి పరిస్థితి విషమించడంతో హైదరాబాద్‌కు తరలించారు. గురువారం అతడి ఆరోగ్యం కొంతమేర కుదుట పడడంతో విద్యార్థులు కొట్టిన విషయాన్ని తల్లిదండ్రులకు చెప్పాడు. దాంతో తల్లిదండ్రులు ఈ విషయమై దేవరకొండ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ నర్సింహులు తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

హాలియా, నవంబర్ 14 : నిడమనూరు మండలం ఎర్రబెల్లి విద్యుత్ సబ్‌స్టేషన్ నుంచి పులిమామిడి విద్యుత్ సబ్‌స్టేషన్ మధ్య ఉన్న విద్యుత్ లైన్ కింద ఉన్న కంపచెట్ల తొలగింపు కార్యక్రమం చేపడుతున్నందున శుక్రవారం ఉదయం9 గంటల నుంచి మధ్యాహ్నం12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ట్రాన్స్‌కో ఏఈ ధనరాజ్‌కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పులిమామిడి విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని శ్రీనాథపురం, పులిమామిడి, వంగాలగూడెం, రామడుగు, బంటువారిగూడెం, మర్లగడ్డగూడెం గ్రామాలకు విద్యుత్ సరఫరాలో

అంతరాయం కలుగుతుందని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

గ్రంథాలయ అభివృద్ధికి సహకారం అందిస్తా

- గ్రంథాలయ వారోత్సవాల ప్రారంభోత్సవంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

జెండా ఆవిష్కరించి ఉత్సవాలను ప్రారంభిస్తున్న కలెక్టర్

రామగిరి, నవంబర్ 14: జిల్లా కేంద్ర గ్రంథాలయ అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తామని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. ఈ నెల 14 నుంచి 20 వరకు నిర్వహించే గ్రంథాలయ వారోత్సవాలను జిల్లా కేంద్ర గ్రంథాలయంలో గురువారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈనెల 17, 18న గ్రూప్-3 పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులు కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, మాజీ చైర్మన్ గాదె వినోద్‌రెడ్డి, కార్యదర్శి బాలమ్మ, లైబ్రరియన్ కట్టా నాగయ్య, పాఠకులు, సిబ్బంది పాల్గొన్నారు.

సమగ్ర సర్వేను పరిశీలించిన కలెక్టర్

చిట్యాల : సమగ్ర కుటుంబ సర్వేలో 61 శాతం పూర్తి చేసి జిల్లాలోనే మొదటి స్థానంలో నిలిచిన చిట్యాల మున్సిపాలిటీని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి గురువారం సందర్శించింది. మొదట ఆమె మున్సిపల్ కార్యాలయంలో కుటుంబ సర్వే ఫారాలను భద్ర పరిచే విధానాన్ని, రికార్డులను పరిశీలించారు. అనంతరం 4,10 వార్డుల్లో ఎన్యూమరేటర్లు జాన్ కిశోర్, సయ్యద్ అహ్మద్, శ్రవణ్ సర్వే పూర్తి చేసిన ఇండ్లకు వెళ్లి రీ సర్వే నిర్వహించారు. రికార్డులను సరిచూసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఎన్యూమరేటర్లను అభినందించారు. చిట్యాల మున్సిపాలిటీ పరిధిలో 3,831 ఇండ్లకు గాను 29 మంది ఎన్యూమరేటర్లు 2,290 ఇండ్ల సర్వేను పూర్తి చేసినట్లు అధికారులు కలెక్టర్‌కు వివరించారు. ఆమె వెంట ప్రత్యేకాధికారి శ్రవణ్‌కుమార్, మున్సిపల్ కమిషనర్ వీరేందర్, తాసీల్దార్ కృష్ణ, ఎంపీడీఓ జయలక్ష్మి పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాల తనిఖీ

నకిరేకల్ : మండలంలోని చందుపట్ల, తాటికల్ గ్రామాల్లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ ఇలా త్రిపాఠి తనిఖీ చేవారు. ధాన్యంలో తేమశాతాన్ని పరిశీలించారు. సకాలంలో ధాన్యాన్ని కొనుగోలు చేయకపోతే నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆమె వెంట జిల్లా పౌరసరఫరాల అధికారి వెంకటేశ్వర్లు, జిల్లా మేనేజర్ హరీశ్, తాసీల్దార్ ఎస్‌కే జమీరొద్దీన్, మండల ప్రత్యేకాధికారి కిరణ్‌కుమార్, ఎంపీడీఓ చంద్రశేఖర్, నకిరేకల్ డీటీసీఎస్ జ్యోతి, ఏఈఓలు లింగయ్య, హిదాయతుల్లా ఉన్నారు.

కార్తీక పౌర్ణమికి ముస్తాబైన ఆలయాలు

విద్యుత్ దీపాల వెలుగులో ఛాయా సోమేశ్వరాలయం

రామగిరి, నవంబర్ 14: కార్తీక పౌర్ణమి వేడుక శుక్రవారం నిర్వహించనున్నారు. ఇందుకోసం శైవక్షేత్రాలైన వాడపల్లి మీనాక్షీ అగస్త్యేశ్వర స్వామి ఆలయం, చెర్వుగట్టు పార్వతీ జడల రామలింగేశ్వరాలయం, పానగల్‌లోని సోమేశ్వరాలయాలను అందంగా ముస్తాబు చేశారు. ఆలయాల్లో భక్తులకు ఇబ్బందులు కలుగకుండా అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు. పానగల్‌లోని ఛాయా సోమేశ్వరాలయం ఎదుట ఉన్న కోనేరుతోపాటు ఉదయ సముద్రంలో భక్తులు పుణ్య స్నానాలు చేసేందుకు ఏర్పాట్లు చేశారు. పౌర్ణమిని పురస్కరించుకొని సత్యనారాయణస్వామి వ్రతాలను భక్తులు ఆచరించనున్నారు. నల్లగొండలోని తులసీనగర్ సత్యనారాయణ స్వామి ఆలయంలో భక్తులకు విడుతల వారీగా వ్రతాలు చేస్తున్నట్లు ఆలయ అర్చకులు తెలిపారు. భక్తులు వినియోగించుకోవాలని కోరారు.

నల్లగొండలో పూలు కొనుగోలు చేస్తున్న మహిళలు

బాల్య దశలోని జ్ఞాపకాలతో ఉన్నత స్థానం

- సాహితీవేత్త నర్సింహారెడ్డి

కార్యక్రమంలో మాట్లాడుతున్న ఏనుగు నర్సింహారెడ్డి

చిట్యాల, నవంబర్ 14 : బాల్య దశలోని జ్ఞాపకాలు మనిషిని ఉన్నతులను చేస్తాయని ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ ఏనుగు నర్సింహారెడ్డి అన్నారు. మండలంలోని వట్టిమర్తి జడ్పీహెచ్‌ఎస్ విద్యార్థుల యాత్రల నేపథ్యంలో పెరుమాళ్ల ఆనంద్, పొట్టబత్తుల రామకృష్ణ సంపాదకత్వంలో రచించిన జర్నీ పుస్తకాన్ని గురువారం పాఠశాల ఆవరణలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జేమ్స్ వాట్ చిన్నతనం నాటి జ్ఞాపకంతోనే ఆవిరి యంత్రం ఆవిష్కృతమైందని గుర్తు చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పందిరి రమేశ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మేరెడ్డి యాదగిరిరెడ్డి, సాగర్ల సత్తయ్య, కూరెళ్ల శ్రీనివాసులు, ఉప్పల పద్మ, కుకుడాల గోవర్ధన్, డోకూరి శ్రీనివాస్‌రెడ్డి, శేపూరి నర్సింహ పాల్గొన్నారు.

హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ యూనియన్ కార్యవర్గం ఎన్నిక

ఎన్నికైన కార్యవర్గం

నల్లగొండ, నవంబర్ 14: హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ యూనియన్ జిల్లా కార్యవర్గం ఎన్నికను గురువారం స్థానిక టీన్‌జీవోస్ భవనంలో నిర్వహించారు. అధ్యక్షుడిగా భీమగాని రణదివే, కార్యదర్శిగా సత్యనారాయణ, కోశాధికారిగా గుగులోతు చిన్న సైదానాయక్ ఎన్నికయ్యారు. సంఘం కేంద్ర కమిటీ అధ్యక్షుడు గౌస్ హామ్మీ, టీఎన్‌జీవోస్ జిల్లా అధ్యక్షుడు నాగిళ్ల మురళి, ప్రధాన కార్యదర్శి శేఖర్‌రెడి హాజరై కొత్త కార్యవర్గాన్ని అభినందించారు. ఎన్నికల అధికారిగా డీఐ రాజు వ్యవహరించారు.

స్నానం చేసేందుకు వెళ్లి..కాల్వలో పడి వ్యక్తి మృతి

మర్రిగూడ, నవంబర్ 14 : కాల్వలో పడి వ్యక్తి మృతి చెందిన ఘటన మండలంలోని కొండూరు గ్రామ శివారులో గురువారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. వరంగల్ జిల్లాకు చెందిన బాలచందర్(28) హైదరాబాద్‌లో సాఫ్ట్‌వేర్ ఉద్యోగిగా పనిచేస్తున్నాడు. రాంరెడ్డిపల్లిలో స్నేహితురాలి వివాహానికి హైదరాబాద్ నుంచి స్నేహితులతో కలిసి గ్రామానికి వచ్చాడు. బుధవారం రాత్రి గ్రామంలోనే బస చేసిన వీరు గురువారం ఉదయం స్నానం చేసేందుకు కొండూరు సమీపంలో శివన్నగూడెం రిజర్వాయర్ కోసం తవ్విన కాల్వవద్దకు వెళ్లారు. స్నేహితులు కాల్వలో దిగగా ఈత రాని బాలచందర్ ఒడ్డున స్నానం చేస్తుండగా కాలు జారి కాల్వలో పడిపోయాడు. స్నేహితులు అతడిని కాపాడే ప్రయత్నం చేసినా ఫలితం లేకపోయింది. ఘటనా స్థలానికి చేరుకొన్న పోలీసులు మృతదేహాన్ని వెలికితీసి పోస్టుమార్టం నిమిత్తం దేవరకొండ ఆస్పత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ కృష్ణారెడ్డి తెలిపారు.

ప్రజా సమస్యలపై పోరాటాలు చేయాలి

- సీపీఎం రాష్ట్ర నాయకుడు తుమ్మల వీరారెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న తుమ్మల వీరారెడ్డి

నార్కట్‌పల్లి, నవంబర్ 14 : గ్రామాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి సీపీఎం ఆధ్వర్యంలో పోరాటాలు చేపట్టాలని పార్టీ రాష్ట్ర నాయకుడు తుమ్మల వీరారెడ్డి అన్నారు. మండలంలోని ఎల్లారెడ్డిగూడెం వినాయక ఫక్షన్‌హాల్లో గురువారం జరిగిన పార్టీ మండల మహాసభలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకిచ్చిన హామీ లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో నాయకులు చెరుకు పెద్దులు, కుమ్మరి శంకర్, ఐలయ్య, రవి, కంఠమహేశ్వర్, నన్నెసాహెబ్, భగవంత్ రెడ్డి, రామచంద్రం, సైదులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన పథకానికి నిధులు పెంచాలని వినతి

కొండమల్లేపల్లి, నవంబర్ 14 : ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకానికి నిధులు పెంచాలని ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్షుడు రమావత్ లక్ష్మణ్ నాయక్ ఆధ్వర్యంలో గురువారం ఎంఈఓ నాగేశ్వరరావుకు వినతి పత్రం అందించారు. కార్యక్రమంలో ,బూడిగ వెంకటేశ్, కార్తీక్, వంశికృష్ణ, రాజేశ్, మనోహర్, మంజుల, స్వాతి, రేణుక పాల్గొన్నారు.

సీపీఎం నకిరేకల్ మండల కార్యదర్శిగా వెంకట్‌గౌడ్

నకిరేకల్, నవంబర్ 14 : సీపీఎం నకిరేకల్ మండల కార్యదర్శిగా రాచకొండ వెంకట్‌గౌడ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యురాలు కందాల ప్రమీల తెలిపారు. పట్టణంలోని పద్మశాలి భవన్‌లో బుధవారం జరిగిన పార్టీ సమావేశంలో మండల కమిటీని ఎన్నుకున్నట్లు పేర్కొన్నారు. మండల కమిటీ సభ్యులుగా కొప్పుల అంజయ్య, అక్కెనపల్లి సైదులు, ఆకుల భాస్కర్, ఎరుకలి అంజయ్య, వంటిపాక వెంకటేశ్వర్లు, వంటిపాక కృష్ణ, బహురోజు ఇందిర, చెన్నబోయిన నాగమణి, సాకుంట్ల నరసింహ, గింజల లక్ష్మి, బొడ్డుపల్లి లక్ష్మి, నర్సయ్య, పాలడుగు పరమేశ్ ఎన్నికయ్యారని తెలిపారు.

ఘనంగా సహకార వారోత్సవాలు

కేతేపల్లి : పీఏసీఎస్ కార్యాలయం వద్ద జెండాను ఆవిష్కరించిన ఎమ్మెల్యే వేముల వీరేశం

నల్లగొండ రూరల్, నవంబర్ 14: నల్లగొండ పట్టణంలోని రామగిరిలో గల ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం గొల్లగూడ శాఖ కార్యాలయంలో గురువారం సహకార వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సహకార జెండాను పీఏసీఏస్ చైర్మన్ ఆలకుంట్ల నాగరత్నం రాజు ఆవిష్కరించారు. ఈ సంద్భంగా ఆయన మాట్లాడుతూ వారం రోజుల పాటు సహకార వారోత్సవాలు కొనసాగుతాయన్నారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ తవిటి కృష్ణ, డైరెక్టర్లు సయ్యద్ హాషం, రుద్రాక్షి వెంకన్న, సీఈఓ అనంతరెడ్డి, బొడ్డుపల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు.

సహకార సంఘాల బలోపేతానికి కృషి : ఎమ్మెల్యే వీరేశం

కేతేపల్లి, నవంబర్ 14 : రాష్ట్రంలోని సహకార సంఘాల బలోపేతానికి ప్రభుత్వం కృషి చేస్తున్నదని ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. సహకార వారోత్సవాల సందర్భంగా మండల కేంద్రంలోని పీఏసీఎస్ కార్యాలయంలో గురువారం డీసీఎంఎస్ చైర్మన్ బోళ్ల వెంకట్‌రెడ్డితో కలిసి జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ కోట మల్లికార్జునరావు, నాయకులు కె.శ్రీనివాస్ యాదవ్, వెంకట్రాంరెడ్డి, బొజ్జ సుందర్, వెంకటనర్సయ్య, జి.సుధీర్‌రెడ్డి పాల్గొన్నారు.

శాలిగౌరారం : మండల కేంద్రంలోని పీఏసీఎస్ కార్యాలయంలో సంఘం చైర్మన్ తాళ్లూరి మురళి సహకార జెండాను ఆవిష్కరించారు. సీఈఓ నిమ్మల ఆంజనేయులుగౌడ్, డైరెక్టర్లు పాల్గొన్నారు.

త్రిపురారం : మండలంలోని పెద్దదేవులపల్లి సహకార సంఘం కార్యాలయంలో సంఘం వైస్ చైర్మన్ గుండెబోయిన వెంకటేశ్వర్లు జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సీఈఓ ధూలిపాల గోవర్ధన్, డైరెక్టర్లు కోల సైదులు, విష్ణు, కుర్ర వెంకన్న, దైద రవి, గోవింద్, రైతులు పాల్గొన్నారు.

వేములపల్లి : మండల కేంద్రంలోని పీఏసీఎస్ ఆవరణలో సంఘం జెండాను చైర్మన్ జడ రాములుయాదవ్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ వల్లభదాస్ పద్మావెంకటయ్య, డైరెక్టర్లు మాలి శంకర్‌రెడ్డి, చిర్ర సాంబమూర్తి, పుట్టల లక్ప్రకాశ్, సీఈఓ రవీందర్ రావు, మాజీ సర్పంచ్ యాకోబు పాల్గొన్నారు.

రైతులు దళారులు మాటలు నమ్మి మోసపోవద్దు

ఎస్పీ శరత్ చంద్రపవార్

నల్లగొండ రూరల్, నవంబర్ 14: రైతులు కష్టపడి పండించిన ధాన్యాన్ని దళారులకు విక్రయించి మోసపోవద్దని ఎస్పీ శరత్ చంద్ర పవార్ సూచించారు. గురువారం ఆర్జాలబావిలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన సందర్శించారు. కేంద్రంలో ఉన్న ధాన్యం తేమ శాతం, కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. అక్కడి సిబ్బందిని అడిగి వివరాలు తెలుసుకున్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద ఏదైనా సమస్య ఎదురైతే వెంటనే స్థానిక పోలీస్ అధికారులకు సమాచారం అందించాలని సూచించారు.

కథా రచనల్లో హన్సికకు ద్వితీయ బహుమతి

బహుమతి అందుకుంటున్న హన్సిక

చిట్యాల, నవంబర్14 : తెలంగాణ సాహిత్య అకాడమీ నిర్వహించిన కథా రచన పోటీల్లో మండలంలోని గుండ్రాంపల్లి జడ్పీ హెచ్‌ఎస్‌కు చెందిన సీమా హన్సికకు రాష్ట్ర స్థాయిలో ద్వితీయ బహుమతి లభించింది. గురువారం హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో హన్సికకు అకాడమీ వారు ప్రశంసా పత్రాన్ని అందించారు.

ఆదర్శరైతుల మండల కార్యవర్గం ఎన్నిక

పెద్దఅడిశర్లపల్లి, నవంబర్ 14 : మండల ఆదర్శ రైతుల సంక్షేమ సంఘం మండల కమిటీని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా యర్ర యాదగిరి, ప్రధాన కార్యదర్శిగా రాంరెడ్డి, ఉపాధ్యక్షులుగా పులి కుశలయ్య, జానపాటి అంజయ్య, సహాయ కార్యదర్శిగా రాయినబోయిన శ్రీనివాస్, నారాయణదాసు వెంకటేశ్వర్లు, మునావత్ రవీందర్‌ను ఎన్నుకున్నారు.

బాలికలు స్వీయ రక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలి : జీసీడీఓ సరిత

కరాటే శిక్షణను ప్రారంభిస్తున్న జీసీడీఓ

నిడమనూరు, నవంబర్ 14 : బాలికలు చదువుతో పాటు స్వీయ రక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలని జీసీడీఓ పెండ్యాల సరిత అన్నారు. మండల కేంద్రం సమీపంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో రాణి లక్ష్మీబాయి ఆత్మరక్ష ప్రశిక్షణ్ కార్యక్రమంలో భాగంగా కరాటే శిక్షణను గురువారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేటి సమాజంలో మహిళలు, బాలికల పట్ల జరుగుతున్న దాడులను ఆత్మస్థైర్యంతో ఎదుర్కొనేందుకు కరాటే దోహదం చేస్తుందన్నారు. బాలికలకు శిక్షణ ఇచ్చేందుకు ముందుకు వచ్చిన కరాటే మాస్టర్ పోతుగంటి శ్రీనివాస్ అభినందించారు. కార్యక్రమంలో ఎంఈఓ లావూరి వెంకన్న, పాఠశాల ప్రత్యేకాధికారి పద్మారాణి, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

శివాలయంలో దీపం అంటుకొని పూజారికి గాయాలు

నకిరేకల్, నవంబర్ 14 : నకిరేకల్ పట్టణంలోని రామలింగేశ్వరస్వామి ఆలయంలో గురువారం దీపం నూనె అంటుకొని పూజారికి స్వల్ప గాయాలయ్యాయి. ఆలయ చైర్మన్ ఉప్పల రమేశ్, ఎస్ఐ లచ్చిరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం... ఉత్తరప్రదేశ్‌కు చెందిన అభిషేక్ దీక్షిత్ రెండు సంవత్సరాలుగా శివాలయంలో అర్చకుడిగా పనిచేస్తున్నాడు. గురువారం గర్భగుడిలో ఫ్లోర్ క్లీనర్ కెమికల్(ఫినాయిల్) వేసి శుభ్రం చేస్తున్నాడు. ఆలయంలో ఉన్న దీపం పూజారి ధోవతికి అంటుకున్నాయి. ధోవతిని విప్పుతున్న సమయంలో మంటలు చేతికి, కాళ్లకు అంటుకోవడం వల్ల స్వల్ప గాయాలయ్యాయి. పూజారి కేకలు విని ఆలయ సిబ్బంది అక్కడికి చేరుకొని మంటలను ఆర్పివేశారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని అతడిని చికిత్స నిమిత్తం పట్టణంలోని ప్రైవేటు ఆస్పత్రిలో చేర్పించారు. పూజారి ఆరోగ్యం నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు.

జోనల్ స్థాయి క్రీడల విజేత డిండి గురుకులం

విజేతలకు బహుమతులు అందిస్తున్న ఆర్డీఓ రమణారెడ్డి

డిండి, నవంబర్ 14 : మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో నాలుగు రోజులుగా జరుగుతున్న జోనల్ స్థాయి క్రీడాపోటీలు గురువారం ముగిశాయి. కార్యక్రమంలో ఆర్డీఓ రమణారెడ్డి పాల్గొని విజేతలకు బహుమతులు అందించారు. పోటీల్లో వ్యక్తిగత విభాగంలో అండర్-14లో వై.దీపిక(జగినిగూడెం), అ